

ఒకే గ్రామంలో ఐదు ఆలయాల్లో చోరీ
- ఎడపల్లి మండలం రాణాకలాన్‌లో ఘటన 6

బీఆర్ఎస్ నిజస్వరూపం బయటపడింది
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ 8

నానో యూరియాతో అధిక దిగుబడి
- జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్



వైద్యాధికారులతో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి
- పనులు మందకొడిగా సాగడంపై ఆగ్రహం
- జాప్యానికి తావుండొద్దని ఆదేశాలు
- పనులు విభజించుకోవాలని సూచన
- పాత గంజ్ పరిస్థితిపై సమీక్ష
- చెత్త సేకరణ విధానం పరిశీలన
- నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటన

8

అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలి



ధర్పల్లిలో హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో శ్రీనివాస్

- కార్మికుల సమ్మెతో వంటలు బంద్
- ప్రభుత్వ హాస్టల్‌లో తింటున్న విద్యార్థులు
- డీఎల్‌పీవో తనిఖీలో వెలుగులోకి..
- సంబంధిత హెచ్‌ఎంపై ఆగ్రహం
- వార్డెన్ లేకపోవడంతో అసహనం
- కలెక్టర్‌కు సమాచారం ఇస్తామన్న అధికారి

ధర్పల్లిలో నిలిచిన 'మధ్యాహ్న భోజనం'



షాపు ఎదుట బాధితుల నిరీక్షణ

ఆఫర్ల పేరిట
కుచ్చుటోపీ

- రూ. లక్షల్లో ప్రజలకు టోకరా
- ఆర్మూర్‌లో రాయితీ పేరుతో మోసం
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

ఆర్మూర్ టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వీఆర్ కాంప్లెక్స్‌లో తిరుమల ట్రేడర్స్ ఆన్‌లైన్ డెలివరీస్ షాపులో ప్రతీ వస్తువుపై 40 శాతం ఆఫర్ల పేరుతో యజమాని ఘరానా మోసానికి పాల్పడ్డాడు. దీంతో ప్రజలకు కొన్ని రూ. లక్షల వరకు టోకరా వేశాడు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన కార్తీక్ అయ్యావు అనే వ్యక్తి మూడు నెలల క్రితం వీఆర్ కాంప్లెక్స్ తిరుమల ట్రేడర్స్ ఆన్‌లైన్ డెలివరీస్ అనే షాపును ఏర్పాటు చేశాడు. ప్రజలకు అవసరమైన ఫ్రిడ్జ్, సోఫా, స్మార్ట్ టీవీలు, ఎలక్ట్రానిక్,

మిగతా 8వ పేజీలో...

ముగిసిన ఆదివాసీ కాంగ్రెస్
శిక్షణ తరగతులు

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా జిల్లా కేంద్రంలోని హరిత హోటల్‌లో జిల్లా గిరిజన ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ యాదగిరి, కామారెడ్డి జిల్లా గిరిజన ఆదివాసి చైర్మన్ రాణాప్రతాప్ నాయక్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌లు హాజరై మూడు రోజుల పాటు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తారాచంద్ నాయక్, చంద్రునాయక్, చాంగుబాయి, తదితరులు పాల్గొన్నారు. .

ఇంజనీరింగ్ విద్యారంగంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణ విశ్వవిద్యాలయానికి బీటెక్ కళాశాల మంజూరు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో తొలి ప్రభుత్వ బీటెక్ కళాశాల కావడం గర్వకారణం. ఇప్పటి వరకు ప్రైవేటు కళాశాలలకే పరిమితం అయిన ఇంజనీరింగ్ విద్య ఇప్పుడు ప్రభుత్వ స్థాయిలో అందుబాటులోకి రానుంది. సాంకేతిక విద్యను స్వస్థలంలోనే అభ్యసించే అవకాశం స్థానిక యువతకు లభించనుంది. తక్కువ ఖర్చుతో ఉత్తమ విద్యను అందించే దిశగా ఈ కళాశాల దోహదం చేస్తుంది. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఇది ఒక ఆశా కిరణం కానుంది. కళాశాల ఏర్పాటుతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనున్నాయి. జిల్లాలో విద్యాపరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇది దోహదం చేస్తుంది. టెక్నాలజీ రంగంలో తెలంగాణకు ప్రతిభావంతులైన నూతన శక్తులను తయారు చేయడంలో జిల్లా పోటీ పడనుంది. విద్యారంగానికి ఇది చక్కటి మైలురాయి.



తెలంగాణ వర్సిటీకి 'టెక్' మకుటం

జిల్లా ప్రజల 30 ఏళ్ల కల సాకారం

- జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు
- ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల పోరాటంతో సాకారం
- ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం
- ఎప్‌సెట్ మూడో కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపు
- నాలుగు బీటెక్ బ్రాంచ్‌లు..
- ఒక్కో బ్రాంచ్‌లో 60 మంది విద్యార్థులు
- ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ కార్యదర్శి

నిజామాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి జిల్లా విద్యార్థుల చిరకాల వాంఛ అయిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. ఉమ్మడి జిల్లాలకు చెందిన పేద విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో చేరువకానుంది. సీఎం రేవంత్‌రెడ్డి గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాకు వచ్చినప్పుడు జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. డిచ్‌పల్లి వద్దగల తెలంగాణ యూనివర్సిటీలో ఈ విద్యాసంవత్సరం నుంచే 4 కోర్సులతో తరగతులు ప్రారంభం కానున్నాయి. విద్యాపరంగా ఉమ్మడి జిల్లా అన్ని రంగాలలో ముందుండగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుతో ఉన్నత సాంకేతిక విద్య ఉమ్మడి జిల్లా విద్యార్థులకు మరింత చేరువయ్యే అవకాశాలు ఉన్నాయి. జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిలు జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు విషయంలో ఎప్పటికప్పుడు సీఎంపై ఒత్తిడి తెచ్చి చివరకు జీవో జారీ చేయించారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహేష్ కుమార్‌గౌడ్ జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని ఇచ్చిన హామీని సీఎం ద్వారా నెరవేర్చుకున్నారు. త్వరలో జిల్లా పర్యటనకు వచ్చే సీఎం ద్వారా కళాశాలను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.

విద్యాభివృద్ధిలో కాంగ్రెస్ మార్క్

జిల్లా విద్యాభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటి వరకు జిల్లాకు మంజూరైన విద్యాసంస్థలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరు అయ్యాయి. 2006లో డిచ్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ యూనివర్సిటీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే మంజూరైంది. 2013లో జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరైంది. ఇప్పుడు జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే మంజూరైంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా పరిధిలో రుద్రూర్‌లో ఫుడ్‌సైన్స్ టెక్నాలజీ కళాశాల, కామారెడ్డిలో డైరీటెక్నాలజీ కళాశాలలు ఉన్నాయి.

సైన్స్ విభాగం భవనంలో..

డిచ్‌పల్లి 570 ఎకరాలలో ప్రస్తుతం మూడు ప్రాంగణాలలో తెలంగాణ యూనివర్సిటీ కొనసాగుతోంది. 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న తెలంగాణ యూనివర్సిటీలో ఇటీవల రూసా నిధులతో నిర్మించిన సైన్స్ విభాగం భవనంలో తాత్కాలికంగా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు.

నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాలకు చెందిన విద్యార్థులకు తెలంగాణ యూనివర్సిటీ అనుకూలంగా ఉండనుంది. జిల్లాలో ఇప్పటి వరకు విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుకొరకు ప్రైవేటు కళాశాలలు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారు. జిల్లాలో ప్రతీ సంవత్సరం 50వేలకు పైగా విద్యార్థులు ఇంటర్ పూర్తి చేస్తూ సుమారు 20వేలకు పైగా విద్యార్థులు

మిగతా 8వ పేజీలో...

పటిష్ఠంగా నిర్వహిస్తాం..
- ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు
- వైస్ చాన్స్‌లర్ ప్రొ.యాదగిరి రావు 8

ఫలించిన 30ఏళ్ల నిరీక్షణ
- కృషి చేసిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్
- టీయూలో పాలతో అభిషేకం 8

విద్యార్థులకు ఎంతో ఉపయోగం
- కళాశాల అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించా
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



ఎరువుల గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్

యూరియా కోసం ఆందోళన వద్దు

- ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయి
- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

మోపాల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎరువులు, యూరియా విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఎరువుల గోదాంను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం వర్షాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతులకు అవసరాలకు సరిపడా యూరియా, ఎరువులు నిలువలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎరువుల నిలువలను ఈపాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎరువుల నిలువలతో కూడిన వివరాలను స్టాక్ బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో
ప్రవేశాలకు ఆహ్వానం

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతి ఇంగ్లిష్ మీడియంలో గిరిజన విద్యార్థులు బాలురు-3, బాలికలు-3 సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారంలో జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం నుంచి పొందవచ్చని తెలిపారు. బాలబాలికలు 1-6-2018 నుంచి 31-5-2019లోపల జన్మించి ఉండాలని వయస్సు 5 సంవత్సరాలు నిండి 6 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50వేలు, పట్టణ ప్రాంతాల్లో 2లక్షలకు మించి ఉండరాదన్నారు. దరఖాస్తులను గిరిజన అభివృద్ధి అధికారి రూమ్ నెంబర్ 207, 208లో ఆగస్టు 8లోపు అందజేయాలన్నారు. లాటరీ పద్ధతిలో ఎంపిక ఉంటుందని తెలిపారు.



జిల్లా అథ్లెటిక్స్ పోటీలో మెడల్స్ సాధించిన విద్యార్థులు

సౌత్ అథ్లెటిక్స్ పోటీలో
మెరిసిన గురుకులం

- సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు పతకాలు

మోర్తాడ్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని నాగారంలోని రాజారాం స్టేడియంలో ఈనెల 29, 30 తేదీలో జరిగిన సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలో మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. ఆ పోటీలలో నలుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, ముగ్గురికి సిల్వర్ మెడల్, ఇద్దరికి కాంస్య పతకాలు సాధించారు. అంతేకాకుండా ఓవరల్ చాంపియన్ షిప్‌ను కూడా గెలుచుకున్నారు. పోటీలో ప్రతిభకనబర్చిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపాధ్యాయుల పదోన్నతుల
షెడ్యూల్ విడుదల

- 10వ తేదీ నుంచి వెబ్ ఆప్షన్లు
- నేటి నుంచి ఉపాధ్యాయులకు ముఖ గుర్తింపు హాజరు

నిజామాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన షెడ్యూ ల్ విడుదలైంది. స్కూల్ అసిస్టెంట్ల నుంచి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, ఎస్జీటీల నుంచి స్కూల్ అసిస్టెంట్లు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలుగా పదోన్నతులు పొందేందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. ఇప్పటికే జిల్లాకు సంబంధించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతి జాబితాకు అనుగుణంగా సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేయగా గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో అన్ని కేటగిరీలకు సంబంధించిన పదోన్న తులు పొందే ఎస్జీటీల సర్టిఫికెట్లను పరిశీలన చేశారు. ఈనెల 10వతేదీలోగా సీనియారిటీ ఆధారంగా పదోన్నతు లకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునే అవకాశం కల్పించారు. 11వ తేదీన పదోన్నతుల జాబితాను విడుదల చేయనున్నారు. జిల్లాలో 51 మంది స్కూల్ అసిస్టెంట్ నుంచి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, 134 మంది వివిధ కేటగి రీలకు చెందిన ఎస్జీటీలు స్కూల్ అసిస్టెంట్‌లు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎంలుగా పదోన్నతులు పొందే అవకాశం ఉంది. శుక్రవారం లాంగ్వే జ్ పండితులకు సంబంధించిన సర్టిఫికెట్ల పరిశీలన చేయనున్నారు.



విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయుల సర్టిఫికెట్ల పరిశీలన దృశ్యం

నేటి నుంచి ఫేస్ రికగ్నైజేషన్ హాజరు..

ఆగస్టు 1 శుక్రవారం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ గుర్తింపు హాజరును అమలు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఇప్పటికే సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ప్రతీరోజు ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు ఇవ్వాలని మొదటి 10 నిమిషాల్లో తరగతి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్‌ను కూడా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. మధ్యాహ్న భోజన వివరాలు ప్రతీరోజు 10గంటలలోపు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటివరకు ఫేస్‌రికగ్నైజేషన్ హాజరు విద్యార్థులకే ఉండగా శుక్రవారం నుంచి ఉపాధ్యాయులకు సైతం ముఖ గుర్తింపు హాజరు అమలు కానుంది.

ప్రజల రక్షణే ధ్యేయంగా
విధులు నిర్వర్తించాలి

- ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి



వివరాలు తెలుసుకుంటున్న ఏసీపీ

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని ఏసీపీ రాజావెంకటరెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం నగరంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. పోలీసు అధికారులు, సిబ్బంది తరచూ గ్రామాలను, పట్టణాలలో ఉన్న వార్డులలో సందర్శించి ప్రజాసమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక, జూదం, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. విలేజ్ పోలీసు ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచూ సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపర్చుకోవాలని కోరారు. డ్రగ్స్ దానియొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భార్యభర్తల కేసుల్లో కౌన్సెలింగ్ నిర్వహించి కాపురాలు నిలబెట్టే విధంగా చూడాలన్నారు.

సమాజంలో గురువు బాధ్యత ఉన్నతమైనది

▶▶ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్

రెంజల్,జూలై31(ఆంధ్రజ్యోతి): సమాజంలో గురువు స్థానం అత్యంత పవిత్రమైందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్తేపు శంకర్ స్వచ్ఛంద పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి శంకర్ దంపతులకు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో గురువు బాధ్యత అత్యంత కీలకమైందని అన్ని రంగాలలోని వ్యక్తులను ఉత్తములుగా తయారు చేసేందుకు గురువే మూల కారణమని గురువు లేనిదే ఏ రంగం లేదని ప్రతి రంగంలోనూ ఒక వ్యక్తిగా తయారు చేయాలంటే ముందుగా అది గురువుకే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అంజనేయులు, పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్, సొసైటీ చైర్మన్ ఇమామ్ బేగ్, ఉపాధ్యాయులు ఆనంద్, పీఆర్‌టీయూ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,తాహెర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. నీలా పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు ఇల్తెపు శంకర్ స్వచ్ఛంద పదవీ విరమణ సందర్భంగా ఆయనపై విద్యార్థులు రాసిన నీలా.. నీలలు కవిత పుస్తకాన్ని గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ ఇమామ్ బేగ్, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగంగౌడ్, కిషోర్‌కుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవిహార్ బౌద్ధులకే చెందాలి

వేల్పూర్,జూలై 31 (ఆంధ్రజ్యోతి): బీహార్ రాష్ట్రంలో బుద్ధ గయాలో ఉన్న బుద్ధ విహార్ బౌద్ధులకే చెందాలని మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవైఎస్ మండల కమిటి అధ్యక్షుడు జే. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జాంబవ చామార్, ఉపాధ్యక్షుడు అశోక్, నారాయణ, సలహాదారులు శివక్రిష్ణ, గంగాధర్‌లు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

వైద్యుడి నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి ?

● ప్రైవేటు ఆస్పత్రిలో మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు
● కేసు నమోదు చేస్తామని పోలీసుల హామీ



పోలీసులకు వివరాలు చెబుతున్న తల్లిదండ్రులు

బాన్సువాడటౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి):వైద్యుడి నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైందని తల్లిదండ్రులు , కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బిచ్కుంద మండలం శాంతాపూర్ గ్రామానికి చెందిన శాంతమ్మ , లక్ష్మణ్ దంపతుల కుమారుడైన భానుప్రసాద్ (18)కు జ్వరం రాగా బాన్సువాడ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలోని వైద్యుడు సరైన వైద్య చికిత్సలు అందించలేదని, పరిస్థితి విషమించడంతో పట్టించుకోకుండా నిజామాబాద్ తరలించాలని సూచించినట్లు బంధువులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు భానుప్రసాద్‌ను నిజామాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే బ్రెయిన్‌డెడ్ కావడంతో మృతిచెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారన్నారు. కాగా సాయంత్రం బాలుడి మృతదేహంతో కుటుంబ సభ్యులు మొదట చికిత్సలు చేసిన బాన్సువాడ ప్రైవేటు ఆస్పత్రికి మృతదేహంతో తరలివచ్చి ఇక్కడి వైద్యుడి నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మృతిచెందాడని ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని సముదాయించే ప్రయత్నం చేశారు. మృతుడి తల్లిదండ్రులు ,బంధువులు తమకు న్యాయం జరిగే వరకు కదిలేదిలేదని పట్టుబట్టారు. మృతుడి తల్లిదండ్రులు చెప్పిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ తెలిపారు.

రాణాకలాన్ గ్రామ ఆలయాల్లో చోరీ



వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై రమ

ఎడపల్లి,జూలై31(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలో గల ఐదు ఆలయాల్లో చోరీ జరిగినట్లు ఎడపల్లి ఎస్ఐ రమ తెలిపారు. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం .. గ్రామంలోని శివాలయం పూజారి జంగం సాంబప్ప గురువారం ఉదయం ఆలయానికి వెళ్లగా ఆలయం తలుపుల తాళాలు పగులగొట్టి ఉండడంతో గ్రామస్థులకు సమాచారం అందించారు. దీంతో గ్రామస్థులు శివాలయం చేరుకుని పరిశీలించిన అనంతరం శివాలయం పరిసర ప్రాంతాల్లో ఉన్న మిగతా ఆలయాలను పరిశీలించారు. వాటి తాళాలు కూడా పగుల గొట్టి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనల స్థలాలకు వెళ్లి వివరాలు సేకరించారు. బుధవారం మధ్యరాత్రి సమయంలో దుండగులు గ్రామంలోని శివాలయం, పెద్దమ్మతల్లి ఆలయం, మత్తేడమ్మ గుడి, మహాలక్ష్మి మందిరం, తుల్జా భవాని ఆలయాల తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. శివాలయం హుండీ పగులగొట్టి అందులో నుంచి రూ.1500, పెద్దమ్మతల్లి ఆలయం తాళాలు పగులగొట్టి మాసం(గ్రాముకు కొద్దిగ అధికం) బంగారం, రెండు మాసాల వెండి మట్టెలు, మత్తెడమ్మ గుడి నుంచి మాసం బంగారం, రెండు మాసాల వెండి మట్టెలు దొంగిలించారు. మహాలక్ష్మీ మందిరం, తుల్జా భవానీ మందిరాల తాళాలు పగుల గొట్టారు.. కాని అందులో వారికి నగదు, బంగారం కనిపించకపోవడంతో వెనుదిరిగారు. శివాలయం పూజారి జంగం సాంబప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తికి మూడేళ్ల జైలు

ఏర్గట్ల, జులై 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని బట్టాపూర్ తండాకు చెందిన బూక్య వినయ్ (21) అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి గురువారం జిల్లా మెజిస్ట్రేట్ మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ తెలిపారు. ఎస్సై పడాల రాజశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం బూక్య వినయ్ 2020 సంవత్సరంలో బట్టాపూర్ గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరాల బాలిక ఆడుకుంటూ ఉండగా మాయామాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడటంతో బూక్య వినయ్‌పై పోక్సో అత్యాచారం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో పనిచేసిన సిబ్బందిని సీపీ సాయి చైతన్య అభినందనలు తెలిపారన్నారు.

ఆటో నుంచి జారిపడి బాలుడి మృతి

మాక్లూర్ , జూలై 31 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామ శివారులో గురువారం ఆటోనుంచి జారీపడి షేక్ పహద్ (07) అనే బాలుడు మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎడపల్లి మండలం నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం అతని భార్య ఫౌజియా సుల్తానా తమ నలుగురు పిల్లలతో కలిసి ఆర్మూర్ లోని వారి బంధువుల ఇంటికి ఆటో ట్రాలీలో వెళ్తుండగా మార్గమధ్యలో మామిడిపల్లి దాటిన తర్వాత ఆట్టి ట్రాలీలో వెనుకాల కూర్చున్న చిన్న కుమారుడు పహాత్ కింద పడగా తలకు తీవ్ర గాయాలై ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తల్లి ఫౌజియా సుల్తానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాజకీయ రగడ

▶▶ ఇరు వర్గాలు చర్చలకు సిద్ధం కావడంతో పోలీసుల బందోబస్తు
▶▶ పది శాతం గ్రామ పంచాయతీ స్థలాన్ని, ఇతరుల ఇళ్ల స్థలాలను మరొకరిపై పేరు మార్పిడి చేస్తూ, గ్రామపంచాయితీ నిధులు దుర్వినియోగం



గ్రామ పంచాయతీ వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

ముప్కాల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): అకారణంగా తన పై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్న బీజే వైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్‌ను చర్చల కు రావాలని పిలుపునివ్వడంతో గురువారం ముప్కాల్ మండల కేంద్రంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బుధ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకు డు సంతోష్ తనపై అసత్య ప్రచారం చేస్తున్నాడని తన పదవి కాలంలో ఇందిరమ్మ ప్లాట్‌లల్లో కేటాయించిన పది శాతం గ్రామ పంచాయితీ స్థలాన్ని, ఇతరుల ఇళ్ల స్థలాల ను మరొకరిపై పేరు మార్పిడి చేస్తూ, గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం చేశాడని నిరధార ఆరోపణలను చేసిన నాయకుడు సంతోష్‌ను గురువారం పది గంటలకు ఆధారాలతో ముప్కాల్ గ్రామ పంచాయితీ రావాలని మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ సవాల్ విసరడంతో విషయం తెలుసుకున్న పోలీస్‌లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి ముప్కాల్ లో భారీ బందోబస్తు నిర్వహిచారు. నాయకుడు సంతోష్‌కు నోటీస్ జారీ చేసి హౌజ్ అరెస్టు చేయగా సవాల్ విసిరిన మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ ఇంటికి వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో గ్రామ పంచాయతీ వద్ద బందోబస్తు నిర్వహించిన పోలీస్ లు అక్కడికి కొమ్ముల శ్రీనివాస్ రాగా పోలీస్‌లు ఆయన ను పట్టుకుని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

● గ్రామ సమస్యలను పార్టీలపై మోపడం సరికాదు..

గ్రామ సమస్యలను పార్టీలకు ఆపదించి ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్ కాం గ్రెస్ పార్టీని కించపరిచే విదంగా మాట్లాడడం బాగుండ దని మండిపడ్డారు.. వ్యక్తుల సమస్యలను పార్టీలపై మో పడం సరైంది కాదని భవిష్యత్తులో మళ్ళీ పునరావృతం అయితే పార్టీ పరంగా తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏలేటి రాములు, ప్రశాంత్‌రెడ్డి, అబ్రహార్, బాల్‌రాజ్, రవి, మల్లారెడ్డి, ప్రవీణ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేదల పాలిట వరం



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న పోచారం

బాన్సువాడటౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు పేదల పాలిట వరంలా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ పట్టణం, గ్రామీణ మండలంలోని 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 5వేల 336 రూపాయలు, బీర్కూర్ మండలంలోని 30 మంది లబ్దిదారులకు 30 లక్షల 3 వేల 480 రూపాయలు , నసురుల్లాబాద్ మండలంలోని 23 మంది లబ్దిదారులకు 23 లక్షల 2వేల 668 రూపాయల చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కిరణ్మయి, ఉమ్మడి బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దుర్గం శ్యామల, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులున్నారు.

● స్వచ్ఛ బాన్సువాడ కోసం కృషి చేయాలి : పోచారం

స్వచ్ఛ బాన్సువాడ కోసం కృష చేయాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు , ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వార్డులలో డ్రైనేజీ వ్యవస్థలను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలన్నారు. వర్షపు నీరు నిల్వకుండా కాల్వల్లో చెత్తా చెదారాలు పేరుకపోకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకునే వారికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీహరిరాజు, వార్డు అధికారులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిదులు తదితరులున్నారు.

కాలం చెల్లిన పురుగు మందులు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏవో, ఎస్సై

కోటగిరి,జూలై31(ఆంధ్రజ్యోతి):రైతులకు కాలం చెల్లిన పురుగు మందులను విక్రయిస్తే ఎరువుల షాప్‌ల లైసెన్స్‌లు రద్దు చేస్తామని కోటగిరి మండల వ్యవసాయ శాఖ అధికారి రాజు హెచ్చరించారు. కోటగిరి మండల కేంద్రంలో గురువారం ఎస్ఐ సునీల్‌తో కలిసి పలు ఎరువుల దుకాణాలు, పురుగు మందుల షాపులను ఆయన తనిఖీ చేశారు. ఎరువుల షాప్‌ల్లో స్టాక్ రికార్డులను పరిశీలించారు. మందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని స్టాక్ బోర్డులు బయట ఏర్పాటు చేయాలని సూచించారు.కాలం చెల్లిన మందులను విక్రయిస్తే షాప్ యాజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జన్నేపల్లిలో వరిపంట పరిశీలన

నవీపేట,జూలై31(ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లిలో గురువారం వరిపంటను ఏవో నవీన్ కుమార్ పరిశీలించారు. వరిపంటకు పలు చోట్ల ఉల్లికోడు పురుగు సోకగా దాని నివారణకు రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ పురుగు తాకిడి ఆలస్యంగా నాటిన వరి పంటకు ఎక్కువగా సోకే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

సిరికొండలో కుక్కల దాడిలో నెమలి మృతి



నెమలి కళేబరం

సిరికొండ,జూలై 31(ఆంధ్రజ్యోతి): సిరికొండ గ్రామ పరిసర ప్రాంతంలో స్వేచ్ఛగా విహరిస్తున్న జాతీయ పక్షి నెమలిపై ఊర కుక్కలు దాడి చేసి చంపిన ఘటన గురువారం సాయంత్రం జరిగింది. సిరికొండ దొన్నవాగు సమీపాన పొలాలో మేత మేస్తున్న నెమలిపై ఊర కుక్కలు మూకుమ్మడి దాడి చేసి గాయపరుస్తుండా అటు పక్కన ఉన్న ఇంటి యజ మానులు చూస్తుండగానే కుక్కల దాడిలో నెమలి తీవ్ర గాయాలతో చనిపోయింది. స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా బీట్ అధికారులు శశాంక్, సతీష్ లు ఘటన జరిగిన స్థలానికి వెళ్లి జరిగిన విషయాన్ని ఎఫ్‌ఆర్‌వో రవీందర్ దృష్టికి తీసుకెళ్లారు.ఎఫ్‌ఆర్‌వో సూచన మేరకు బొడ్డుమామిడి చెరువుసమీపాన ఖననం చేసినట్లు శశాంక్ తెలిపారు. నిన్న రాత్రి తాటిపల్లిలో ఏడుగురిని పిచ్చి కుక్క దాడి చేసి గాయపరుచగా వారిలో రాంరెడ్డి, మూడేళ్ల బాలుడు సిద్దు నిజామాబాద్‌లో ప్రైయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం సాయం త్రం జాతీయ పక్షిని కొరికి కుక్కలు చం పడంతో ప్రజలు భయాందోళన చెందు తున్నారు.కుక్కల నివారణ చర్యలు తీసు కోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో నందిపేట విద్యార్థుల ప్రతిభ

నందిపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఇటీవల జిల్లా కేంద్రంలోని నాగారాంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనభర్చారు. 9వ తరగతికి చెందిన అనాస్ లాంగ్ జంప్‌లో బంగారు పతాకం, శ్రీదీప్ వెండి పతకం, అఖీల్ అనే విద్యార్థి జావెలింగ్ త్రోలో బ్రౌంజ్ పతకం సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనభర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చుక్కబొట్ల దేవన్న, డైరెక్టర్ వంశీ, పీఈటీ రంజిత్, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ అభినందించారు.

వసూళ్లకు పాల్పడితే చర్యలు : సీఐ

బోధన్,జూలై31(ఆంధ్రజ్యోతి): పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసుల పేరు చెబుతూ అసాంఘిక కార్యకలాపాలకు, వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పని పట్టణ సీఐ వెంకట నారాయణ అన్నారు. గురువారం పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసుల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన మహ్మద్ అబ్దుల్ సోఫియన్ అనే వ్యక్తిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడిన ఎవరి వద్ద నుండి అయినా బలవంతంగా డబ్బులు వసూలు చేసిన పోలీసులకు తెలుపాలని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు

బోధన్,జూలై31(ఆంధ్రజ్యోతి): మంత్రివర్గంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో లంబాడీల జనాభాను నిష్పక్షపాతంగా బహిర్గతం చేయాలని గురువారం గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమం ఉండగా ముందస్తుగా లంబాడ నాయకులను అరెస్టు చేయడం సరికాదని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు ధూప్ సింగ్, కొర్ర బంతి నాయక్, నేనావత్ పవన్ నాయక్, ధర్మవత్ నరేష్ నాయక్‌లతో తదితరులున్నారు.

భూ భారతి సర్వే వేగవంతం చేయాలి: సబ్‌కలెక్టర్



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

నసురుల్లాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవె న్యూ సదస్సులలోరైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో భూ భారతి సర్వేను వేగవంతం చేసి, రైతుల వద్ద నుంచి వచ్చిన భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమెరెవెన్యూ సిబ్బందిని సూచించారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్‌సువర్ణ,డిప్యూటీ తహసీల్దార్ బావయ్య, ఆర్ఐ వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ ప్రియాంక, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

లక్ష్మీ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి

ముప్కాల్,జూలై 31(ఆంధ్రజ్యోతి):వానకాల పంటకు లక్ష్మీకాలువ ఆయకట్టు రైతులు నీటికోసం వేచిచూస్తున్న రైతులకులక్ష్మీకాలువద్వారా నీటిని విడుదల చేయాలంటు జిల్లా కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యుడు ముస్కు నర్సయ్య డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మం డల బీజేపీ అధ్యక్షుడు జైడి రవి, కార్యకర్తలు గోపినాథ్, వెంకట్‌నర్సయ్య, మ్యాక నర్స య్య, రాములు, ముత్యం రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ కళాబృందం అవగాహన

మాక్లూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయిచైతన్య ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమేష్, కళాశాల సిబ్బందితో పాటు కళాబృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమతులు లేని శ్రీచైతన్య పాఠశాల సీజ్

బాన్సువాడటౌన్ , జూలై 31 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను గురువారం సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశాల మేరకు ఎంఈవో నాగేశ్వరరావు , రెవెన్యూ అధికారి అశోక్‌లు సీజ్ చేశారు. గతంలో ఇదే పాఠశాల యాజమాన్యానికి పలుమార్లు హెచ్చరించినా అధికారుల ఆదేశాలను బేఖాతరు చేశారని మండల విద్యాధికారి తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి అనుమతులను తిరస్కరించినా ఇష్టారీతిన తరగతులను నిర్వహిస్తుండడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజ్ చేసిన పాఠశాలను తెరచినట్లైతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు

ఆటోనగర్‌లో కాలనీ సమస్యలు పరిష్కరించాలి

బోధన్,జూలై31(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని వార్డు నెంబర్ 1లో గల ఆటోనగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు గురువారం బోధన్ మున్సిపల్ మేనేజర్ రమేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సాయికుమార్, నాయకులు రవి శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఏపీఎంకు సన్మానం

నవీపేట,జూలై31(ఆంధ్రజ్యోతి): నవీపేట ఐకేపీ ఏపీఎంగా పని చేసి బదిలీ వెళ్లిన భూమేష్ గౌడ్ దంపతులను గురువారం ఐకేపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. 10సంవత్సరాల పాటు నవీపేట ఏపీఎంగా ఆయన విధులు నిర్వహించారు. భూమేష్ గౌడ్ ఆర్మూర్ ఏపీఎంగా బదిలీ కాగా నిజామాబాద్ రూరల్ ఏపీఎంగా పని చేసిన మహేష్ కుమార్ నవీపేట ఏపీఎంగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు శ్రీనివాస్, దేవిదాస్, పవన్, ప్రవీణా, సువర్ణ, మండల మహిళ సమాఖ్య ఓబీలు, వివిధ గ్రామ సంఘాల వీవోలు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

కమ్మర్‌పల్లి/ముప్కాల్ జూలై 31: (ఆంధ్రజ్యోతి)కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు బెస్మెట్ లేవల్ పూర్తిచే సు కున్న లబ్ధిదారుల ఖతాల్లోకి మొదటి విడత లక్ష రూపాయలు జమఅయిన సంద ర్భంగా గురువారం కమ్మర్‌పల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు నిమ్మ ప్ర సాద్, బుచ్చిమల్లయ్య, సల్లూరి గణేష్ గౌడ్, ప్రదీప్,జగదీశ్, గంగాధర్,అజారోద్దీన్, దూ లూర్ కిషన్ గౌడ్, సింగిరెడ్డి శేఖర్, సుం కరి రాజేశ్వర్, ప్రతాప్‌పాల్గొన్నారు.ఈసందర్భంగా ముప్కాల్‌లో మంజూరు చేయించి ఇచ్చిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోయినోద్దిన్, కార్యదిర్శ మల్లేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎలేటి రాములు, ప్రశాంత్‌రెడ్డి, అబ్రార్, బాల్‌రాజ్, ప్రవీణ్, నరేష్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

కోటగిరి,జూలై31(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రానికి చెందిన కర్నె భిశ్వజిత్ ఆలిండియా 5929వ ర్యాంక్‌తో సైనిక్ స్కూల్‌లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థి భిశ్వజిత్‌ను ఎంఈవో శ్రీనివాస్ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు బర్ల సాయిలు, హన్మాండ్లు, విశాల్, శ్రీనివాస్ రెడ్డి, పార్వతి, భూపేందర్ పాల్గొన్నారు.

తగిలేపల్లిలో మొరం తవ్వకాలపై వివాదం

వర్ని, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వర్ని మండలం తగిలేపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో అక్రమ మొరం త్రవ్వకాలపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు ఇష్టారాజ్యంగా అటవీ ప్రాంతంలో జేసిబి, ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వార రాత్రి వేళల్లో వందల కొద్ది వాహనాల ద్వార మొరం త్రవ్వకాలను చేపడుతూ భూకబ్జాలకు పాల్పడుతున్నారని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్లకు మొరం కొరత సృష్టిస్తూ అక్రమ పర్మిషన్ పేరిట ఇతరులకు తరలిస్తున్నట్లు వాపోయారు. జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తగిలెపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం నుంచి బియ్యం తరలింపు

ఎడపల్లి,జూలై31(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు అస్తవ్యస్తంగా మారింది. ఇందుకు నిదర్శనం గురువారం ఉదయం ఎడపల్లి మండల కేంద్రంలోని వీక్లీ మార్కెట్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం నుండి అక్రమంగా బియ్యం, పాలు, పౌష్టికాహారాన్ని తరలించడం. అక్రమంగా అంగన్‌వాడీ కేంద్రం నుండి బియ్యం తరలించడాన్ని గమనించిన స్థానికులు సైకిల్‌పై బియ్యం తీసుకెలుతున్న వ్యక్తులను పట్టుకుని నిలదీయగా అంగన్‌వాడీ కేంద్రం నుంచి తీసుకువచ్చినట్లు తెలిపారన్నారు.దీంతో ఆగ్రహం చెందిన స్థానికులు వెంటనే అంగన్‌వాడీ సెంటర్ టీచర్, ఆయమ్మలపై చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరంపోలీసులకు బియ్యం తరలిస్తున్న వ్యక్తులను అప్పగించారు.

భవన నిర్మాణ కార్మికులకు పరిహారం పెంచాలి

బాన్సువాడటౌన్ , జూలై 31 (ఆంధ్రజ్యోతి): సహజ మరణం , ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ కార్మికులకు పరిహారం పెంచాలని యూనియన్ నాయకుడు దుబాస్ రాములు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దర్శన్ , జావీద్ , నగేశ్ , అహ్మద్ , ఎల్లయ్య , సాయిలు , రాజమణి తదితరులున్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్,జూలై 31(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్,వార్డు ఆఫీసర్లు, జవాన్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

ఏపీఎంను సన్మానం

జక్రాన్‌పల్లి,జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఐకేపీ ఏపీఎంగా రవీందర్‌రెడ్డి విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఆయనను మహిళా సంఘాల సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్‌కుమార్, ఏపీవో రవి, వివిధ గ్రామాల మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించరాదు



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్సై

ఆర్మూర్ టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై రఘుపతి తెలిపారు. పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు షాపుల ముందట ఏర్పర్చుకున్న షెడ్‌లను తొలగించాలని షాపు యజమానులకుఆయన సూచించారు.ఆయన వెంటమున్సిపల్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాల నివారణకు పోలీసులు సూచనలు

ముప్కాల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరుగుతున్న ట్రాన్స్‌ఫార్మర్‌ల దొంగతనాల నివారణ కొరకు ఎస్సై శైలెందర్ ట్రాన్స్‌కో అధికారులకు, రైతులకు గురువారం తగు సూచనలు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌లకు వెల్డింగ్ చేశారు. వరద కాలువ పక్కన గల పరిసరా ప్రాంత పొలాలలో ట్రాన్స్‌ఫార్మర్‌ల సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

వేల్పూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): యాక్సిడెంట్‌కు గురై తీవ్ర గాయాలతో చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరిన వేల్పూర్ మండలం లక్కోరా గ్రామా నికి చెందిన గంగపల్లి ప్రశాంత్‌కు రూ.1.50 వేల ఎల్‌వోసీని గురువారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. చికిత్స కొరకు ఎల్‌వోసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యేప్రశాంత్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కంప్యూటర్, ప్రింటర్‌లు వితరణ

జక్రాన్‌పల్లి , జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడాదాత, విద్యాదాత ప్రముఖ శాస్త్రవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి గురువారం మూడు కంప్యూటర్‌లను, ప్రింటర్‌లను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ జేడీ రాజ్‌కుమార్, గణేష్, స్థానిక పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు గంగామోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓరియంటేషన్

మాక్లూర్,జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దాస్‌నగర్ గ్రామ శివారులో గల విజయ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురు వారం కొత్తగా చేరినా పాల్ టెక్నిక్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, కష్టపడి చదవడం ద్వారా విద్యార్థులు విజయం సాధించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ గణేష్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, శ్రీకాంత్,మోహన్‌లతో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలంతా ఐక్యం కావాలి

బోధన్,జూలై31(ఆంధ్రజ్యోతి): రాజకీయాలకు అతీతంగా బీసీలంత ఐక్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలో ఛలో గోవా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివేసు సంతోష్, బీసీ నేతలు రవి శంకర్ గౌడ్, సంజీవ్ పటేల్, కార్తీక్, సత్యనారాయణ, శివ తదితరులున్నారు.

పీఎం కిసాన్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

● తెలంగాణ రైతు సంఘం డిమాండ్

వర్ని, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పీఎం కిసాన్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం వర్ని మండల కేంద్రంలో రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో రైతులు నర్సింగ్, వెంకట్, సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

● శ్రీహరిరాజు, మున్సిపల్ కమిషనర్



ప్రశ్న: బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు: బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యాధి నివారణ ప్రణాళికను రూపొందించుకున్నాం. ప్రణాళిక అమలులో భాగంగా స్పెషల్ డ్రైవ్ కింద కొత్తగా 30 మందిని ప్రైవేటు సిబ్బందిని తీసుకుని స్ప్రేను చేయిస్తున్నాం.

ప్రశ్న: దోమల, కీటకాల నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపడుతున్నాం. నీరు నిల్వ ఉన్నచోట దోమల లార్వాలను నివారించడానికి ఆయిల్ బాల్స్ వేయిస్తున్నాం.

ప్రశ్న: బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నాం. ఆటోల్లో ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరించి , తడి చెత్త , పొడిచెత్త వేరు చేసి డంపుయార్డుకు తరలిస్తున్నాం.

ప్రశ్న: సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారా ?

జవాబు: సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించి వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నాం. వసతి గృహాల్లో పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

● (బాన్సువాడటౌన్ , ఆంధ్రజ్యోతి)

మెరుగైన వైద్య సేవలు అందించాలి



రికార్డులను తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

బోధన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్ లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. గురువారం బోధన్ మండలంలోని పెగడాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి రికార్డులను, మందులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది తప్పకుండా ప్రతీ రోజు హాజరు కావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వర్షాకాలం వ్యాధుల కాలం కావున ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు వర్షాకాలంలో అవసరం అయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులున్నారు.

ఎండిపోయిన సోయా పంటను పరిశీలించిన అధికారులు



ఎండిన పంటలను పరిశీలిస్తున్న పొలాస శాస్త్రవేత్తలు

కమ్మర్‌పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్లూర్ గ్రామంలో నకిలీ గడ్డి మందులు చల్లితే ఎండిన సోయా పంటలను గురువారం జగిత్యాల జిల్లా ప్రాంతీయ పరిశోధన కేంద్రం పొలాసకు చెందిన శాస్త్రవేత్తలు గురువారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఎరువుల డీలర్ వద్ద కొనుగోలు చేసిన గడ్డి మందు పనిచేయకపోగా కమ్మర్‌పల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో గడ్డిమందుల వాడిన రైతులకు చెందిన వందలాది ఎకరాల్లో సోయాపంట మాడిపోయిందని బాధిత రైతులు ఈ నెల 5న మండలకేంద్రంలోని ఎరువుల దుకాణం ముందు గడ్డిమందు డబ్బాలతో ధర్నాకు చేసిన విషయం తెలిసిందే. ఈవిషయమై వ్యవసాయాధికారులు పలుమార్లు ఎండిన సోయాపంటలను పరిశీలించారు. కాగా గురువారం పొలాస పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా స్థానిక రైతువేదిక లో గ్రామనికి చెందిన బాధిత రైతులతో సవవేశమైన శాస్త్రవేత్తలు రైతుల నుంచి వివరాలను సేకరించారు. శాసవేత్తలు వై.స్వాతి, పి.స్వాప్నాదానబిట్టా, దినేష్, ఎన్ సంధ్యాశ్రీ, మండల వ్యవసాయాధికారిని రమ్యశ్రీ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు స్థల పరిశీలన

మద్నూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మద్నూర్ మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పెద్ద ఎక్లారా వద్ద గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి రెండు లక్షలు మంజూరు చేశారు. వాటికి సంబంధించిన పనులు ప్రారంభించడానికి బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశాల మేరకు ఆయా శాఖ అధికారులు గురువారం మండల బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి చేపట్టే పనుల స్థలాన్ని పరిశీలించారు. హాస్టల్ మెస్ వరకు విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యార్థులకు నీటి కొరత లే కుండా బోర్‌వెల్ ఏర్పాటు, హాస్టల్ భద్రత సిబ్బందికి సంబంధించిన గది నిర్మాణం, పనులను ప్రారంభించడానికి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మద్నూర్ తహసీల్దార్ ముజీబ్ అధికారులతో మాట్లాడుతూ వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థలాన్ని పనులను పరిశీలించిన వారిలో పంచాయతీ రాజ్ ఏఈ అరుణ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహిమూద్, ట్రాన్స్‌కో ఏఈ గోపికృష్ణ, ప్రిన్సిపాల్ స్వప్న ఉన్నారు.



ఎల్లారెడ్డిలో రోడ్లపై సంచరిస్తున్న కుక్కలు



రోడ్లపై తిరుగుతున్న కోతులు





ఇటీవల కుక్కల దాడిలో గాయపడ్డ మహిళ, రైతు

హడలెత్తిస్తున్న కుక్కలు..బెంబేలెత్తిస్తున్న కోతులు

- కుక్కలు, కోతి గాట్లతో జనం ఆస్పత్రి పాలు
- ఆసుపత్రిలో అందుబాటులో లేని హిమోగ్లోబిషన్ టీకాలు
- కనిపించని నియంత్రణ చర్యలు

ఎల్లారెడ్డి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఇళ్లలో నిశ్చింతంగా ఉండే పరిస్థితి లేదు. తలుపు తీస్తే ఏమవుతుందో అనే భయం ఏంటి బయట వస్తువులు, దుస్తులు నిక్షేపంగా ఉండే పరిస్థితి లేదు. ఇంటి గడప దాటి కాలు బయట పెడదామంటే భయం. ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో తెలియదు. భరోసా భద్రత లేకుండా పోయింది. దారి వెంట నడిచే పరిస్థితి లేదు. చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు ఇల్లు దాటే పరిస్థితి లేదు. ఓవైపు కుక్కలు హడలెత్తిస్తుంటే మరోవైపు కోతులు బెంబేలెత్తిస్తున్నాయి. ఇది ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధితో పాటు పలు గ్రామాల ప్రజల ప్రస్తుత పరిస్థితి. గుంపులు గుంపులుగా వీధి కుక్కలు వీధుల్లో తిరుగుతూ దారిన వచ్చిపోయే ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రజలపై ఎగబడి కరుస్తుండడంతో వీధుల్లో నడవాలంటేనే బెంబెలెత్తుతున్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఇల్లు వదిలి బయటకు రావాలంటే హడలెత్తిపోతున్నారు. ఇటీవల ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీలో 8 మంది పై వీధి కుక్కలు దాడి చేసి గాయపడ్డ సంఘటన చోటు చేసుకుంది.

● భయపెడుతున్న కోతులు

అరణ్యంలో ఉండాల్సిన కోతులు మారిన పరిస్థితుల కారణంగా జనారాణ్యంలో ప్రవేశించి ప్రజలకు నరకాన్ని చూపెడుతున్నాయి. దుకాణాలపై దాడులకు తెగబడడంతో పాటు. ఇళ్లలోకి చొరబడి దాడులకు దిగుతున్నాయి. ఇంట బయట వస్తువులను ఎత్తుకెళ్లడం, ఆరబెట్టిన దుస్తులను వంటి కోతి చేష్టలతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. రహదారుల వెంట వెళ్త న్న వారిపై దాడులకు దిగి గాయపరుస్తున్నాయి. దీంతో కోతులను చూసి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒకవైపు కుక్కల బెడద, మరోవైపు కోతుల దాడులతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.

● వీధి కుక్కల కాట్లు, కోతుల గాట్లు

కుక్కలు, కోతుల దాడుల్లో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారి సంఖ్య ఎక్కువగా ఉండడం గమనార్హం. ఇటీవల ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కుక్కల దాడికి పాల్పడ్డ బాధితులు ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా టీకాలు అందించి వైద్యం చేశారు. కానీ భారీ గాయాలు అయిన వారికి హిమోగ్లోబిన్ టీకాలు ఆస్పత్రిలో అందుబాటులో లేకపోవడంతో వైద్యులు బాన్సువాడ, కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. దీంతో బాధితులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. పట్టణ కేంద్రంతో పాటు గ్రామాల్లోని వీధి కుక్కలు ప్రజలపై దాడులు చేసి గాయపరుస్తున్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు నియంత్రణ చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తుండడం విమర్శలకు తావిస్తోంది.

● కుక్కలను నియంత్రించాలి



పట్టణ కేంద్రంలో వీధుల్లో కుక్కలు తిరుగుతూ ప్రజలను గాయపరుస్తున్నాయి. కుక్కల సంచారంతో విద్యార్థులు, యువకులు, వృద్ధులు, మహిళలు భయపడుతున్నారు. కుక్కల భయంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఇటీవల స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని కూడా అందజేశాం. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

- ఎ.రాజేష్, ఎల్లారెడ్డి

● బయటకు రావాలంటే భయమేస్తోంది.



కోతుల దాడులు రోజురోజుకి అధికమవుతున్నాయి. ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయం వేస్తోంది. ఇళ్ళలోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి. కోతులతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. చిన్న పిల్లలు, వృద్ధులను గాయపరుస్తున్నాయి. ఒక్కరే వీధిలోకి వచ్చే పరిస్థితి లేదు. ఈ కోతులు కుక్కల సమస్యకు అధికారులు తక్షణమే పరిష్కారం చూపాలి.

- సుజాత, ఎల్లారెడ్డి

● కుక్కలను త్వరలో పట్టుకుంటాం



మున్సిపాలిటీలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ప్రజల నుంచి ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్లపై సంచరిస్తున్న కుక్కలను త్వరలో పట్టుకుంటాం.

- మహేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, ఎల్లారెడ్డి

కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి

ఆర్మూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 2వ తేదీన ఆలూర్ మండల కేంద్రం నుంచి నిర్వహించనున్నా కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ మానాల మోహన్‌రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్‌రెడ్డి కోరారు. ఆర్మూర్‌లో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్‌కు కొనసాగింపుగా 18 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న అభివృద్ది సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువగా చేరేందుకు ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పాదయాత్రకు స్వీ కారం చుట్టాలన్నారు. పాదయాత్ర ఆలూర్, గగ్గుపల్లి మీదుగా ఆర్మూర్ పాతబస్టాండ్ వరకు కొనసాగుతుందన్నారు. తిరిగి మూడవ తేదీన ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు పాత బస్టాండ్‌లో శ్రమదానం కార్యక్రమంలో వారు పాల్గొంటారని అన్నారు. అనంతరం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకుల సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, నాయకులు పండిత్ పవన్, అయ్యప్ప శ్రీనివాస్, షేక్ మున్ను, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

- అదనపు కలెక్టర్ అంకిత్



ఆస్పత్రిలో తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

భీమ్‌గల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. గురువారం భీమ్‌గల్‌లోని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వ్యక్తికి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో నిరంతరం వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది హాజరు పట్టిక, రోగుల వి వరాలు, మందుల వివరాలు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆయన వెంట డీపీవో శ్రీనివాస్ రావు, ఎంపీడీవో సంతోష్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ అజయ్, తదితరులున్నారు.

మొక్కలు నాటిన అదనపు కలెక్టర్

భీమ్‌గల్ రూరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం భీమ్‌గల్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో అదనపు కలెక్టర్ అంకిత్ మొక్కలు నాటారు. ఐదు ఎకరాల భూమిలో ఈత చెట్లను నాటారు. ఉపాధి పథకం కింద గతంలో నాటిన ఆయిల్ పాం, తైవాన్ జామ తోటలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఆయన వెంట డీపీవో శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో జావీద్ అలీ, ఆబ్కారి ఎస్సై గోవర్ధన్, పంచాయితీ కార్యదర్శి రాకేష్ ఉన్నారు.

రోడ్డుపై ప్రయాణం.. సాహసంగా మారిన వైనం



గుంతలమయంగా మారిన రుద్రూర్ నుండి అంబం(ఆర్) వెళ్లే రోడ్డు



గుంతలమయంగా మారిన రుద్రూర్ నుండి అంబం(ఆర్) వెళ్లే రోడ్డు

- అడుగుకో గుంత.. వాహనదారుల తంటా
- అధ్వానంగా మారిన గ్రామీణ ప్రాంత రోడ్లు
- రోడ్డుపై ఉన్న కల్వర్టులు సైతం గుంతలుగా మారిన వైనం

రుద్రూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామీణ ప్రాంత రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. రోడ్లు అన్ని అడుగుకో గుంత పడడంతో రాకపోకలు సాగించే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రతీరోజు వందలాది ప్రజలు తమ ప్రయాణాన్ని సాగిస్తుంటారు. రోడ్లు గుంతలుగా మారడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. గుంతలుగా మారిన రోడ్లతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతంలో గుంతల రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనంపై నుండి పడిన ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వాహనదారుల నుంచి ట్యాక్స్ లు వసూలు చేస్తున్న అధికారులు మెరుగైన రోడ్డు సదుపాయాన్ని కల్పించడంలో విఫలమవుతున్నారు. వర్షాకాలంలో గుంతల్లో వర్షపు నీరు నిలుస్తుండడంతో గుంతలు కనిపించక ప్రజలు గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎంతో మంది వాహనదారులు అవిటి వాళ్లుగా మారుతున్నారు.

● అధ్వానంగా రుద్రూర్-అంబం(ఆర్) రోడ్డు

రుద్రూరు మండలంలోని రుద్రూర్-అంబం(ఆర్) రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులకు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారుతోంది. ఈ రోడ్డుపై భారీ గుంతలు పడడంతో గత ఏడాది క్రితం పలువురు యువకులు స్వచ్ఛందంగా గుంతల్లో మొరం వేసి పూడ్చివేశారు. ప్రస్తుతం తిరిగి పరిస్థితి అలాగే మారింది. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

● కల్వర్టులు సైతం అధ్వానం

రుద్రూరు మండలంలోని రోడ్డుపై నిర్మించిన కల్వర్టులు సైతం అధ్వానంగా మారాయి. కల్వర్టులపై సైతం గుంతలు ఏర్పడ్డాయి. రుద్రూర్-అంబం(ఆర్) రోడ్డుపై నిర్మించిన పలు కల్వర్టులు గుంతలమయంగా మారాయి. కల్వర్టులపై ఏర్పడ్డ గుంతలతో సైతం వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. రుద్రూర్-అంబం(ఆర్) రోడ్డుపై ప్రయాణం ఓ సాహసంగానే మారింది. మండలంలోని గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించడం లేదు. ఎన్నో ఏళ్లుగా రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. రోడ్లకు మరమ్మతులు చేపడితే తప్ప ప్రయాణికుల కష్టాలు తీర్చే మార్గం కనిపించడం లేదు. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరిస్తారో లేదో వేచి చూడాలి మరి.



మొక్కజొన్న పంటకు కంచెగా చీరలను ఏర్పాటు చేసిన దృశ్యం

మొక్కజొన్న పంట రక్షణకు చీరలతో చెక్

తాడ్వాయి మండల కేంద్రంలోని రైతులు మొక్కజొన్న పంటను పందుల భారీ నుంచి కాపాడుకునేందుకు మొక్కజొన్న పంట కంచెగా చీరలను ఏర్పాటు చేశారు. దీంతో రకరకాల చీరలు ఉండటంతో అడవి పందులు బెదిరి రావని అంటున్నారు. ● (తాడ్వాయి, ఆంధ్రజ్యోతి)

ముస్తేదారులు కల్లు విక్రయించొద్దు

- బిచ్కుంద ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశం



కల్లు విక్రయాలు లేక బోసిపోయిన కల్లు దుకాణం

జుక్కల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముస్తేదారులు కల్లు విక్రయాలు జరపవద్దని బిచ్కుంద ఎక్సైజ్ శాఖ అధికారులు నోటి మాటతో ముస్తేదారులకు ఆదేశాలు జారీ చేశారు. గత నాలుగు రోజుల నుంచి కొన్ని గ్రామాల్లో ముస్తే దారులు కల్లు విక్రయాలు జరపడం లేదని గ్రామస్థులతో పాటు కల్లు ప్రియులు పేర్కొన్నారు. ఇతర జిల్లాలో కల్లు తాగి కొందరు మరణించడంతో కల్లు దుకాణాలపై సంబంధిత ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు ముస్తేదారులతో విశ్వసనీయంగా చెప్పినట్లు వినికిడి వినిపిస్తుంది. గ్రామాలలో కల్లు ప్రియులు కల్లు తాగడానికి వెళ్తే ముస్తేదారులు కల్లు అమ్మతలేము.. ఆబ్కారి అధికారులు అమ్మ వద్దని తమకు చెప్పినట్లు ముస్తేదారులు కల్లు ప్రియులతో మాట ముచ్చటతో వివరిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటున్నారు. దీంతో ఉన్నతాధికారుల తనిఖీలు ముస్తేదారులకు అధికారులు ముందే సమాచారం ఇవ్వడంతో ముస్తేదారులు ముందు జాగ్రత్తగా కల్లు దుకాణాలు బందు చేసి విక్రయాలు నిలిపివేశారు. చేనుకు కంచె మేసిన చందంగా ఆబ్కారి అధికారుల విధి నిర్వహణ కొనసాగుతుంది. ముస్తేదారులతో ఎక్సైజ్ అధికారుల మామూలు చీకటి ఒప్పందం ఉండడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ముస్తేదారులకు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామాలలో కల్లు విక్రయాలు నిలిపివేయడంతో కల్లు ప్రియులు కల్లు తాగలేక వింతగా ప్రవర్తిస్తున్నారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కల్లు విక్రయాలు నిలిపివేయడంతో ముస్తేదారులు తమ గిరాకీ ఆదాయం కోల్పోతున్నామని ఆందోళన చెందుతున్నారు. ఏదో ఒకటి ఆబ్కారి అధికారితో మాట్లాడి కల్లు విక్రయాలు జరుపుతామని ముస్తేదారులు ఒకరితో మరొకరు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈత తాటి చెట్లు నామమాత్రంగా ఉండడంతో ముస్తేదారులు కృత్రిమ కల్లు ఉత్పత్తి చేస్తున్నారు. మత్తు పదార్థాలతో ఉత్పత్తి చేసిన కల్లు తాగిన కల్లు ప్రియులు కల్లు దొరకక వింతగా ప్రవర్తిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు గ్రామీణ ప్రాంతంలో విచారణ జరిపి నాణ్యమైన కల్లు విక్రయించే విధంగా చూడాలని కల్లు ప్రియులు డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీయూ వీసీ, చిత్రంలో రిజిస్ట్రార్

కోర్సులను పటిష్ఠంగా నిర్వహిస్తాం

» ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు

» టీయూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.యాదగిరి రావు

డిచ్‌పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.32 ద్వారా వర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసినందుకు వర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులను పటిష్ఠంగా నిర్వహిస్తామని వీసీ ప్రొ.యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, వీసీ, రిజిస్ట్రార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తెలంగాణ వర్సిటీలో ఆగస్టు 5న ప్రారంభమయ్యే ఎప్‌సెట్ 3వ కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలకు అనుమతి లభించిందన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని అన్నారు. ప్రతిష్ఠాత్మకమైన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కు విశిష్ఠంగా కృషి చేసిన ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, సీఎం సలహాదారుడు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావుకు ధన్యవాదలు తెలిపారు. ఆగస్టు 15లోపు తెలంగాణ వర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా రానున్నరని, వర్సిటీలోని సైన్స్ కళాశాల భవనంప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంట చంద్రశేఖర్ రావు, సీవోఈ కంట్రోలర్ సంపత్ కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొ.రవీందర్‌రెడ్డి, ప్రొ.కనకయ్య, రాంబాబు, ఆంజనేయులు, పీఆర్వో పున్నయ్య, మైనార్టీ సెల్ డైరెక్టర్ అబ్దుల్ ఖవి, తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన 30 ఏళ్ల నిరీక్షణ

» కృషి చేసిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

» టీయూలో ఆయన చిత్రపటానికి పాలతో అభిషేకం



టీయూలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్న నాయకులు, అధ్యాపకులు

డిచ్‌పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాల కావలనే 30ఏళ్ల విద్యార్థుల పోరాటం, నిరీక్షణకు తెరదించుతూ ప్రభుత్వం ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేసింది. దీనికి కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్‌కు ధన్యవాదలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి టపాసులు పేల్చి తమ ఆనందం విద్యార్థులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకుడు పుప్పల రవి మాట్లాడుతూ.. నిజామాబాద్ ప్రాంత విద్యార్థుల కోసం ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తు జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

వర్సిటీలో ఏబీవీపీ సంబరాలు

తెలంగాణ వర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు కావడం ఆనందకరమని ఏబీవీపీ ఉద్యమాల కారణంగానే ఇంజనీరింగ్ కళాశాల మంజూరు జరిగిందని గురువారం వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం నాయకుడు అమృత్ చారి మాట్లాడుతూ.. ఏబీవీపీ పోరాట ఫలితంగానే వర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల వచ్చిందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కార్యదర్శి సమీర్, విద్యార్థి నాయకులు సాయి, అక్షయ్,అజయ్, అఖిల్, నాయకులు సంతోశ్, సాయి, మహేశ్, పాల్గొన్నారు. అలాగే తెలంగాణ వర్సిటీలో విద్యార్థి పోరాటల ద్వారానే ఇంజనీరింగ్ కోర్సులు సాధించుకున్నామని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తెలిపారు.

విద్యార్థులకు ఎంతో ఉపయోగం

» కళాశాల అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించా

» అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుతో పేద మధ్య తరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ చేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఏళ్ల తరబడి విద్యార్థులు డిమాండ్ చేస్తున్న అంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రస్తావించిన అంశానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంకు ధన్యవాదాలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సీఎంకు శాలువా కప్పుతున్న ఎమ్మెల్యే

నిజామాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. గురువారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సీఎంను ప్రత్యేకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా జిల్లా విద్యార్థులు ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో తాను తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలతో పాటు స్టేడియం, ఆడిటోరియం నిర్మించాలని సీఎంను కోరానని త్వరలో బీఫార్మసీ కోర్సును సైతం తీసుకొచ్చేలా కృషి చేస్తానని భూపతిరెడ్డి తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితమే ఇంజనీరింగ్ కళాశాల

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఏఐఎస్ఎఫ్ దశల వారీగా నిర్వహించిన పోరాట ఫలితంగానే తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీ మంజూరైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం గురువారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాల చిరకాల కోరిక ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలి

● కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



మున్సిపల్ అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు మరిన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు అమృత్ 2.0 పథకం కింద ఖానాపూర్, కాలూర్‌లలో నిర్మిస్తున్న ఈఎల్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణం పనులను తనిఖీ చేశారు. మైల్‌స్టోన్ ప్రకారం నిర్ణీత గడువులోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలూర్‌లో ట్యాంకు నిర్మిస్తున్న ప్రాంతానికి ఆనుకొని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నందున ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దుబ్బ ప్రాంతంలో కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ విస్తరణ పనులను పరిశీలించారు. పనులు మందకొడిగా సాగడం పట్ల కాంట్రాక్టర్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఖలీల్‌వాడి, అహమ్మదీబజార్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ యార్డులను పరిశీలించి కమిషనర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాత గంజ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఆక్రమణల వల్ల ట్రాఫిక్‌కు అవాంతరాలు ఏర్పడుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం నాగారంలోని రాజీవ్‌గృహకల్ప సముదాయాలను పరిశీలించారు. లబ్ధిదారులకు వాటిని కేటాయించేలా అవసరమైన మరమ్మతులు చేయించాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఆకతాయిలు, సాంఘిక శక్తులను నిలువరించేందుకు వీలుగా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును పరిశీలించి రోజువారీగా ఇంటింటికి తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారిగా వేరు చేస్తూ ఇతర ఎరువుల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

బస్తీ దవాఖాన, పాఠశాల తనిఖీ

నగరంలోని ఖానాపూర్‌లోగల బస్తీ బస్తీదవాఖానాను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్సల కోసం వచ్చిన రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పీహెచ్‌సీ తరహాలో అన్ని రకాల సేవలు అందిస్తూ సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారిని కోరారు. అనంతరం కాలూర్‌లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనంను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఉందా లేదా పిల్లలకు పౌష్టికాహారం అందుతుందా లేదా అని పరిశీలించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో రాజశ్రీ, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, ఈఈ మురళిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సుప్రీం తీర్పుతో బీఆర్ఎస్ నిజస్వరూపం బయటపడింది

● ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

నిజామాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్‌లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గురువారం నిజామాబాద్ నగరంలో పర్యటించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు స్పీకర్, రాజ్యాంగ అధికారాన్ని స్పష్టంగా నిరూపించిందని బీఆర్ఎస్ ఒకప్పుడు దోపిడీ చేసిన అధికారాలను ఇప్పుడు ప్రశ్నిస్తున్న దానిపై చెంపపెట్టులా ఉందన్నారు. ఈ తీర్పు తాము ఊహించిందేనని సుప్రీం కోర్టు స్పీకర్ అధికారాలను స్పష్టంగా సమర్థించిందని అన్నారు. అసెంబ్లీ, న్యాయ వ్యవస్థ రెండూ వాటి సొంత అధికార పరిధి కలిగిన స్వతంత్ర సంస్థలని పేర్కొందన్నారు. స్పీకర్ పాత్రను అణగదొక్కడానికి ప్రయత్నించిన మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు ఎత్తివేసిందని ఇది బీఆర్ఎస్ నిజస్వరూపాన్ని బయటపెట్టిందన్నారు.

నానో యూరియాతో అధిక దిగుబడి

● జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

ధర్పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నానో యూరియా వాడటం వల్ల భూమి ఆరోగ్యంగా ఉండటంతో పాటు దిగుబడి పెరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్ అన్నారు. గురువారం మండలంలోగల వివిధ సొసైటీ గోదాములను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో యూరియా కొరత లేదని రైతులు అనవసరంగా యూరియాను కొనుగోలు చేసి డంప్ చేసుకోవద్దని సూచించారు. మండలంలోని ధర్పల్లి, ఒన్నాజిపేట్, రామడుగు, వివిధ ప్రైవేటు ఫర్టిలైజర్ షాపుల్లో 6వేలకు పైగా యూరియా బస్తాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో సైతం యూరియాకు ఎలాంటి కొరత లేదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, ఏఈవో లావణ్య, తదితరులు ఉన్నారు.

అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

నిజామాబాద్ కల్చరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలు భక్తుల అమ్మవారి నామస్మరణతో మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శాస్త్రోక్తంగా సాగింది. జిల్లా కేంద్రంలోని కృష్ణాపూర్ కాలనీలో మైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించారు. కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రవి, గాదె కృష్ణ, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సమతూల్య ఆహారం అందించాలి

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ విద్యార్థులకు సమతూల్య ఆహారం అందించాలని మైనార్టీ కళాశాల ఆర్ఎల్‌సీ కార్యదర్శి షఫీఉల్లా సాహిబ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ కళాశాల, పాఠశాలలో గురువారం విద్యార్థులకు సమతూల్య ఆహారం, పరిశుభ్రత నివారణ చర్యలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత, ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్ అర్కాన్, సయ్యద్ హైదర్, ఇందిర, ప్రియదర్శి సింధియారాణి పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

నిజామాబాద్ కల్చరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలను రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ టీయూసీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గురువారం కలెక్టరేట్ వద్ద నాయకులు కార్మికులతో కలిసి టీయూసీఐ నాయకులు రాష్ట్ర వ్యాప్త కలెక్టరేట్‌ల ముందు ధర్నా పిలుపు మేరకు ధర్నా చేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ జాతీయ ఉపాధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాలు దుర్భరంగా మారాయని అన్నారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, సుధాకర్, నాయకులు వెంకన్న, రాజేశ్వర్, మల్లేష్, సాయరెడ్డి, మురళి, లింగం, కిరణ్, రవి, రాజేశ్వర్, హేమలత, సుమలత, శారద పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 39వ డివిజన్ ఓల్డ్ ఎన్‌జీవోస్ కాలనీలో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త గురువారం భూమిపూజ చేశారు. కాలనీవాసులతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణాల అవసరం ఉందని అన్నారు. ప్రజల ఉపయోగం కోసం నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనం త్వరితగతిన పనులు ప్రారంభించి ప్రజా ఉపయోగంలోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ కృష్ణ, కొండ ఆశన్న, ఇల్లెందుల ప్రభాకర్, పార్శిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు గుర్తింపు తెచ్చుకోవాలి

మోపాల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు ఎక్కడ పనిచేసినా మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పుడే అందరూ అభినందిస్తారని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటరమణ పదవి విరమణ సందర్భంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి వెంకటరమణను ఏఎంసీ చైర్మన్, మండల అభివృద్ధి అధికారి రాములు నాయక్, ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులు ఘనంగా సన్మానించారు.

మిగిలిన సీట్లకు మరో విడత అవకాశం

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలలో డీఎల్ఈడీ, డీపీఎస్ఈ కోర్సులలో ఈడబ్ల్యుఎస్ కేటగిరి కింది మిగిలిపోయిన సీట్లకు డీసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా అర్హత సాధించిన అభ్యర్థులకు మరో విడత వెబ్‌కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ అధికారి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2 వరకు ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఇప్పటి వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకోని అభ్యర్థులు ఆగస్టు 3 నుంచి 5 వరకు సంబంధిత డైట్‌లలో వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ప్రవేశం పొందని ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులు స్లైడింగ్‌కోర్ అభ్యర్థులు 6, 7 తేదీల్లో వెబ్‌ఆప్షన్లు నమోదు చేసుకోవాలన్నారు. సీట్ల కేటాయింపు ఆగస్టు 11న జరుగుతుందని తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 11, 12 తేదీలలో సంబంధిత కళాశాలలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

తెలంగాణ వర్సిటీకి 'టెక్'మకుటం

(5వ పేజీ తరువాయి)

ఇంజనీరింగ్ వైపు వెళ్తున్నారు. తాజా ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి జిల్లాతో పాటు పక్కన ఉన్న జిల్లాల విద్యార్థులకు లాభం చేకూరనుంది.

నాలుగు కోర్సులు, 240 మంది విద్యార్థులు..

తెలంగాణ యూనివర్సిటీలో ప్రభుత్వ ఇంజ నీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఈ విద్యా సంవ త్సరం నుంచే ఇంజనీరింగ్ తరగతులు ప్రారం భం కానున్నాయి. బీటెక్ (సీఎస్ఈ), కంప్యూ టర్ సైన్స్, బీటెక్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటాసైన్స్ కోర్సులలో ప్రతీ కోర్సులో 60 మంది విద్యార్థులు ఉండేలా ఉన్నత విద్యాశాఖ కార్య దర్శి యోగితారాణా ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్ పూర్తికాగా మూడో విడత కౌన్సెలింగ్ ద్వారా ఈ కోర్సులలో సీట్లను భర్తీ చేయనున్నారు. 22 కోట్ల రూపా నిధులతో తెలంగాణ యూనివర్సి టీలో నిర్మించిన సైన్స్ విభాగం భవనంలో తర గతులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల హర్షం

30 ఏళ్ల జిల్లా ప్రజల కలను నిజం చేస్తూ ప్రభుత్వం జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నో పోరాటాల వల్లే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కల సాకారం అయిందని విద్యార్థి సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. తెలంగాణ యూనివర్సిటీతో పాటు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట మేరకు సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సైతం గతంలో అసెంబ్లీలో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రసంగించారు. జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల గెలుపు అని ఆయన తెలిపారు.

ఆఫర్ల పేరిట కుచ్చుటోపీ

(5వ పేజీ తరువాయి)

ఫర్నిచర్ వస్తువులతో పాటు గృహోపకార వస్తువులపై 40 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం నిర్వహించాడు. దీంతో వస్తువులపై రాయితీ లభిస్తుందని పట్టణ ప్రజలు, చుట్టు పక్కల గ్రామాల వారు ఆకర్షితులయ్యారు. మొదటి నెలలో కొంతమందికి వస్తువులనిచ్చి తర్వాత నెల నుంచి అడ్వాన్స్ బుకింగ్‌ను ప్రారంభించాడు. రేటు తక్కువగా ఉండడంతో కొందరు అడ్వాన్స్ బుకింగ్ కొరకు రూ.10వేల నుంచి రూ.50వేల వరకు అడ్వాన్స్‌లు చెల్లించారు. సోమవారం నుంచి వస్తువులను ఇవ్వాల్సి ఉండగా దుకాణం తెరవలేదు. దీంతో అడ్వాన్స్ చెల్లించిన ఆరా తీశారు. అడ్వాన్స్ రిసిప్టపై ఉన్న సెల్ నెంబర్‌కు ఫోన్ చేస్తున్నా కలవడం లేదు. మామిడిపల్లిలో అద్దె తీసుకుని నివసిస్తున్న ఇంటిని సైతం ఖాళీ చేసినట్లు తెలిసింది. మోసపోయినట్లు గమనించిన బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు

సుభాష్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జిల్లా క్రీడాకారులను ఎంపిక చేశారు. జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం డీఎస్ఏ మైదానంలో ఎంపికలు జరిగాయి. సుమారు ఈ ఎంపికల్లో 300 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ ఎంపికలకు ముఖ్య అతిథిగా జిల్లా క్రీడా అధికారి పవన్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఈ ఎంపికల్లో జూడో అసోసియేషన్ సెక్రెటరీ అభినవ్, వ్యాయామ ఉపాధ్యాయులు అనిత, శ్యామల, వికాస్, శ్రీకాంత్, నవీన్, మానస తదితరులు పాల్గొన్నారు.

గంజాయికి బానిస కావొద్దు

సిరికొండ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): జీవిత లక్ష్యానికి చేరుకోవాలంటే గంజాయికి బానిస కావొద్దని ఎస్సై జాడి రామకృష్ణ విద్యార్థులకు, యువకులకు సూచించారు. సిరికొండలో గల పీఎం శ్రీ మోడల్ స్కూల్లో ప్రిన్స్‌పాల్ అధ్యక్షతన గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై జరిగిన అవగాహన సదస్సుల్లో ఎస్సై మాట్లాడారు. తల్లిదండ్రులు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పేరు తీసుకరావాలంటే లక్ష్యాన్ని ఎంచుకుని చదివితే ఉన్నత శిఖరాలను అధిరోమిస్తారని ఆయన అన్నారు. సమావేశంలో ప్రిన్స్‌పాల్ రాజేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాకీ పోటీలకు తూంపల్లి విద్యార్థులు

సిరికొండ, జూలై 31(ఆంధ్రజ్యోతి): జూనియర్ విభాగంలో జాతీయ హాకీ క్రీడల పోటీలకు తూంపల్లికి చెందిన ముగ్గురు క్రీడకారులు ఎంపికయ్యారని పీడీ సడాక్ నగేష్ తెలిపారు. వారం రోజులుగా హైదరాబాద్ క్రీడా శిక్షణ కేంద్రంలో జరిగిన పోటీలలో తూంపల్లికి చెందిన రాజశ్రీ,అక్షయ,శ్రీజాలను పోటీలకు ఎంపిక చేశారని ఎడీ తెలిపారు. ఈ నెల 12 వరకు ఆంధ్రప్రదేశ్ కాకినాడలో జరుగుతాయని నాగేష్ పేర్కొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలలో యువకుల ప్రతిభ

సిరికొండ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో విజయం సాధించారు. జిల్లా కేంద్రంలో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో చిట్యాల గంగారాజ్ ప్రథమ విజేతగా గెలుపొందగా మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో ఖానపురం గౌతం మొదటి స్థానంలో విజయం సాధించారు.

ధర్పల్లిలో నిలిచిన 'మధ్యాహ్న భోజనం'

» కార్మికుల సమ్మెతో వంటలు బంద్

» డీఎల్‌పీవో తనిఖీలో వెలుగులోకి..

ధర్పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోగల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిలిచిపోయింది. గురువారం మండల కేంద్రంలోగల వసతి గృహాన్ని డీఎల్‌పీవో శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో మధ్యాహ్న భోజనం తినడంపై ప్రత్యేక అధికారి శ్రీనివాస్ విద్యార్థుల నుంచి వివరణ కోరారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెట్టడం లేదా అని ప్రశ్నించారు. దీంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనం పాఠశాలలో పెట్టడం లేదని, దీంతో వసతిగృహంలోనే మధ్యాహ్న భోజనాన్ని భుజిస్తున్నట్లు డీఎల్‌పీవో దృష్టికి తెచ్చారు. వెంటనే డీఎల్‌పీవో శ్రీనివాస్ సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ఫోన్‌లో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం తమకు గిట్టుబాటు కావడం లేదని సమ్మె చేస్తున్నట్లు నిర్వాహకులు చెప్పినట్లు ప్రధానోపాధ్యాయులు తెలపడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పంపిణీ చేయకపోవడంపై కలెక్టర్‌కు సమాచారం ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం వసతిగృహంలోగల వంటగది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించారు. వార్డెన్ లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే భోజనంలో రాజీపడవద్దని మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు. మళ్లీ తాను తనిఖీ చేస్తానని వారికి చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీవో రాజేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్ ఉన్నారు.

గుత్ప అలీసాగర్ ఆయకట్టుకు నీళ్లు అందించాలి

నిజామాబాద్ కల్చరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): గుత్ప, అలీసాగర్ ఆయకట్టు కింద రైతులు నాట్లు వేసుకొని పొలాలకు నీళ్లు అందక ఆవేదనకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఆయకట్టు కింద పొలాలకు నీళ్లు అందించాలని కేఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో గల కోటగల్లిలోని ఎన్ఆర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన నాయకులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయకట్టు కింద నీళ్లు అందించి పంటలను కాపాడాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి, నాయకులు సాయిలు, గోపాల్, బన్సీ, గంగాధర్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	రూ.230	రూ.280	రూ. 300

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,00,100	రూ.92,400	రూ.1185

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మహావతార్ నరసింహా (10.10)
: కింగ్డమ్ (1.00, 4.15, 7.30, 10.45)
స్క్రీన్-2 : కింగ్డమ్ (10.40)
: సర్ మేడమ్ (1.55)
: మహావతార్ నర్సింహా (4.50, 7.40, 10.30)
స్క్రీన్-3 : సన్నాఫ్ సర్ధార్-2 (హిందీ) (10.00, 4.30, 10.35)
: హరిహర వీరమల్లు (1.10)
: సర్ మేడమ్ (7.40)
స్క్రీన్-4 : సైయ్యారా (హిందీ) (10.20, 4.30, 10.40)
: దడక్-2 (హిందీ) (1.30, 7.40)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : కింగ్డమ్ (1.30, 4.30, 7.30)
: సన్నాఫ్ సర్ధార్-2 (హిందీ) (10.30)
స్క్రీన్-2 : సర్ మేడమ్ (11.00)
: సన్నాఫ్ సర్ధార్-2 (హిందీ) (1.40)
: హరిహర వీరమల్లు (4.35, 10.30)
: సయ్యారా (హిందీ) (7.30)
స్క్రీన్-3 : మహావతార్ నరసింహా (11.00, 1.40, 7.30, 10.30)



దేవి : మహావతార నరసింహా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : హరిహర వీరమల్లు (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : సర్ మేడమ్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్: కింగ్డమ్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్